# ఆదివాసీ ఆత్మగానం



డా॥. వియన్‌వికె శాస్త్రి

నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్

# విషయసూచిక


ఆదివాసీ జీవన సంస్కృతుల దర్పణం ............................................. 7

ఆదివాసి ఆత్మాన్వేషకుడు ........................................................... 9

నా మాట ............................................................................... 17

1. మా సంస్కృతా.. పెద్దవాళ్లనడగండి! ........................................ 20

2. భాష అంతరిస్తే ఏమవుతుంది ? ................................................ 26

3. మాతృభాషలో బోధన ఎందుకు చేయరు? ..................................... 30

4. నకిలీ గిరిజన సర్టిఫి'కేటు'గాళ్ళు .............................................. 35

5. కొంప ముంచుతున్న వ్యవస్థాగత లోపాలు .................................... 39

6. పాఠశాలలు పెరుగుతున్నాయి, సౌకర్యాలే అంతంత మాత్రం ............... 43

7. నైవాసిక పాఠశాలలు చాలా మెరుగు .......................................... 47

8. విద్యావంతులు పెరుగుతున్నారు, అలాగే నిరుద్యోగులు కూడా! ............ 51

9. అనారోగ్యం – అకాల మరణాలు ............................................... 54

10. గోండులు కాదు, కోయతూర్లు ................................................... 58

11. భూమిని కాదు కోల్పోతున్నది..., సంస్కృతిని! ................................ 62

12. వ్యక్తులే మిగులుతారు, సంస్కృతి అంతరిస్తుంది .............................. 66

13. అడవి – వారి సంస్కృతిలో ముఖ్యభాగం ...................................... 70

14. ఊరించి వదిలేసిన ఉమ్మడి అటవీ యజమాన్యం ........................... 74

15. గిరిజన సంప్రదాయాల్ని గుర్తించిన పీసాచట్టం ............................ 78

16. అటవీ హక్కుల చట్టం – సంప్రదాయక హక్కులే ప్రాతిపదిక.. .............. 82

17. సంస్కృతిని నాశనం చేస్తున్న పర్యాటకం ................................ 86

18. అభయారణ్యాల్లో ఏం జరుగుతోంది? ......................................... 90

19. మాయమవుతున్న సంప్రదాయ నాయకత్వం .............................. 94

20 ఉపాధి ఎవరికి? ..................................................................... 98

21. రాచకోయలు........................................................................ 102

22. భూమిని కాజేసిన వడ్డీ వ్యాపారులు ........................................ 106

23. విద్యా హక్కు మిధ్యేనా? ........................................................ 110

24. మొగలాయిలతో వచ్చారు ......................................................... 114

25. చెంచుపెంటల జీవనం............................................................ 118

26. మొదటి తరం పడ్డ కష్టాలు ....................................................... 122

27. 'ఇడిసింగ్ లేని' ఇల్లుండదు ....................................................... 126

28. మర్యాదస్తులు కొండరెడ్లు .......................................................... 130

29. స్వయం సమృద్ధ సంస్కృతి ......................................................... 134

30. భీముడు, హిడింబి వారి ఆరాధ్యులు ........................................... 137

31. పోడు నుంచి కాఫీ తోటలవైపు ................................................... 140

32. గోండుల సలహాదారులు ప్రధానులు............................................ 144

33. అభివృద్ధిలో అట్టడుగున... ........................................................ 147

34. సంస్కృతి తెలుసుకుని నిర్ణయాలు చెయ్యాలి ................................ 150

# మా సంస్కృతా.. పెద్దవాళ్లనడగండి!



అది 2014 సంవత్సరం, సెప్టెంబర్ మాసం. ఒకరోజు ప్రొద్దున్న కామ్రేడ్ బండారు రవికుమార్ ఖమ్మం జిల్లా నుంచి ఫోను చేశారు. భద్రాచలంలో సెప్టెంబర్ 19న ఆ ప్రాంత కోయనాయకుల మీటింగ్ జరుగుతుందని చెప్పి అందులో పాల్గొని గిరిజన సంస్కృతి మీద నన్ను మాట్లాడమని ఆయన అడిగారు. గిరిజన సంస్కృతి మీద గిరిజనులకు పాఠాలేమిటని ఆశ్చర్యపోవద్దు. ఈ పరిస్థితి త్వరలో వస్తుందని సుమారు రెండు దశాబ్దాల క్రితమే ఊహించాను. వరంగల్ జిల్లా ఏటూరు నాగారం ఐటిడిఎ (1986-87) లో పనిచేస్తున్నప్పుడు శ్రీ చొక్కయ్యగారు పరిచయమయ్యారు. ఆ యువకుడు కోయజాతికి చెందినవారు..గిరిజనాభివృద్ధి సంస్థ పేరుతో స్వచ్ఛంద సంస్థను నడుపుతూ గిరిజనులను చైతన్యపరుస్తూ ఉండేవారు. అప్పటికే ఎమ్ఎ, బిఎల్ పాసయ్యారు.. ముఖ్యంగా గిరిజన యువకులను విద్యార్జన వైపు ప్రోత్సహిస్తూ గిరిజన సమస్యలను ఐటిడిఎ అధికారుల దృష్టికి తీసుకువచ్చేవారు. ఐటిడిఎ కార్యక్రమాల్లో గిరిజనులు భాగస్వాములయ్యే విధంగా చైతన్యవంతులను చేస్తూ ఉండేవారు. అయితే ఒక సందర్భంలో 'సమ్మక్క జాతర' మీద గిరిజన పురాణం వివరాలు సేకరించమని నన్ను అడిగారు. ఎందుకంటే సమ్మక్క-సారలమ్మకు సంబంధించి వారి కుటుంబ సభ్యులు

చెప్పుకునే కథలు కనుమరుగవుతున్నాయి. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జాతర నిర్వహణ వల్ల సంస్కృతీకరణ ప్రభావం ఎక్కువవుతోంది. చదువుకున్న గిరిజన యువతీ యువకులకు గిరిజన సంస్కృతిపై అవగాహన తగ్గిపోతోంది. అందువల్ల గిరిజన పెద్దలైన పెద్ద నర్సయ్య, చిన్న నర్సయ్య (వీరు మేడారం దగ్గరలోని తాడ్వాయి వాసులు) దగ్గరకు తీసుకువెళ్ళి గ్రామ వివరాలు చెప్పించారు. దాన్ని గిరిజన సంక్షేమ శాఖ పుస్తక రూపంలో నా పేరు మీద ప్రచురించింది.

## మాతృభాషను మరచిన కోయలు



2012లో విద్యాశాఖకు నేను సలహాదారునిగా ఉన్నప్పుడు ఏటూరు నాగారం-మంగపేట ప్రాంతంలో తిరిగాను. దాంట్లో భాగంగా మంగపేటలో ఒక మీటింగ్ జరిగింది. దానికి అప్పటి స్థానిక ములుగు శాసన సభ్యురాలు ధన్‌సారి అనసూయ (సీతక్క) హాజరయ్యారు. మాటల సందర్భంలో గిరిజన భాషల్లో ప్రాథమిక తరగతుల్లో బోధన మీద చర్చ వచ్చింది. అప్పటికే భద్రాచలం, పశ్చిమగోదావరి జిల్లా కోయ ప్రాంతంలో ప్రవేశపెట్టిన పద్ధతిని వివరించా. అలాగే ఆదిలాబాదు జిల్లా, విశాఖపట్నం, విజయనగరం, వరంగల్లు జిల్లాల్లో లంబాడీ తండాల్లోనూ గిరిజన భాషల్లో ప్రాథమిక విద్యకు కావలసిన పుస్తకాలను 2005లో రూపొందించి అమలుపరచడం జరిగింది. ఆ పుస్తకాలు తాను చూశానని, అటువంటి ప్రయత్నాన్ని వరంగల్లు ఏజెన్సీ కోయ ప్రాంతంలో కూడా చేయాలని శ్రీమతి అనసూయ ప్రతిపాదించారు.

అయితే వరంగల్లు జిల్లా కోయలు తెలుగే మాట్లాడుతారు. కోయభాష మర్చిపోయారేమో అనిపిస్తుంది. ఎందుకంటే అటు ఆదిలాబాదు జిల్లాలో గోండులు (కోయతూర్) కోయభాష మాట్లాడుతారు. ఇటు భద్రాచలంలో కోయ భాష ఉంది. పైన ఉన్న ఛత్తీస్‌ఘడ్‌లోనూ ఇటువంటి భాష మాట్లాడతారు. కొంత ప్రాంతీయ భేదాలు

# నకిలీ గిరిజన సర్టిఫి'కేటు'గాళ్ళు

ఆచార్య చొక్కయ్యగారు 2013 లో వరంగల్లు జిల్లా నుండి కొంతమంది కోయ విద్యావంతులను తీసుకుని వచ్చారు. అలా వచ్చినవారిలో డా.సారయ్య కూడా ఉన్నారు. వాళ్ళంతా గిరిజనులుగా అనేక కష్టాలను అనుభవిస్తూ చదువుకుని పైకి వచ్చినవారు. వాళ్ళు వచ్చింది నకిలీ సర్టిఫికెట్ల సమస్య గురించి మాట్లాడటానికి. మారుతున్న సమాజంలో గిరిజనులు ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్యల్లో ఇదొకటి. నేను 2005లో గిరిజన సంస్కృతి పరిశోధన, శిక్షణా సంస్థ సంచాలకులుగా ఉన్నప్పుడు ఆంజనేయులుగారు తరచు వస్తూ ఉండేవారు. ఆయన గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు. ఎన్నో వందల నకిలీ కుల ధృవీకరణ పత్రాలను చూపి ఉద్యోగాలు


ఢిల్లీ యూనివర్సిటీలో పట్టుబడిన
నకిలీ సర్టిఫికెట్ల ముఠా

కొట్టేసినవారిని పట్టించిన చరిత్ర ఆయనకుంది. కొంతమంది ఐటిడిఎ ప్రాజెక్టు అధికారులు కూడా నకిలీ బెడద గురించి నాతో మాట్లాడారు. సమస్య తీవ్రమైనది కాబట్టి వివరాలు తెలుసుకుని గిరిజన యువత స్పందిస్తారనే ఆశతో ఈ వ్యాసం రాస్తున్నాను.

నకిలీ గిరిజన సర్టిఫి'కేటు'గాళ్ళు చాలామందే ఉన్నారు. కొంతమంది సుమారు నలభై ఏళ్ళ క్రితమే నకిలీ సర్టిఫికెట్లు పొంది ఉన్నత పదవుల్లో ఉన్నారు. వారి సంతానం కూడా గిరిజన రిజర్వేషన్ సదుపాయాన్ని పొందారు. కొన్ని కుటుంబాలు గిరిజనులుగా చలామణి అవ్వటం కూడా చూశాను. సమస్య అర్థం చేసుకోవడం ముఖ్యం కాబట్టి వారి పేర్లు పేర్కొనకుండా ఉదాహరణలు మాత్రం చెబుతాను.

గిరిజన తెగల్లో కొన్ని తెగల పేర్లకు లేక వృత్తులకు మైదాన ప్రాంతంలోని కులాలకు దగ్గర పోలికలు ఉంటాయి. విశాఖపట్టణం, తూర్పు గోదావరి జిల్లాల్లో కొంతమంది గిరిజనులు స్థిర వ్యవసాయం స్థాయికి చేరుకున్న తరువాత 'కాపు' అనే పేరును చేర్చుకున్నారు. ఇలా కొండదొరలు, కొండ కాపులయ్యారనేది ఒక వివరణ. అయితే వీరి విద్యా స్థాయి మాత్రం ఈ మధ్యవరకూ అంతంత మాత్రమే. మైదాన ప్రాంతంలో ఉండే తెలివైన 'కాపు' కులంవారు కొంతమంది 'కొండకాపు'లుగా కుల ధృవీకరణ పత్రం సంపాదించారు. వీరు కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో ముఖ్యంగా రైల్వే శాఖలో ఉద్యోగాలు సంపాదించి ఉన్నత స్థాయికి చేరుకున్నారు. వారి మనవళ్ళు ఈ మధ్య వైద్య విద్య సీటుకోసం దరఖాస్తు చేసుకున్నారు కూడా. అయితే అతడి పుట్టు పూర్వోత్తరాలు ఆరా తీస్తే అతడి తాతది కూడా నకిలీ సర్టిఫికెటే అని తేలింది. 1970 లోనే తాత సర్టిఫికెటును పరిశీలించి రద్దుచేశారు. దీంతో ఆయన కోర్టుకు వెళ్ళారు. ఆ కేసు దశాబ్దాల పాటు కొనసాగుతుంటే ఆయన కుమారుడు కూడా తండ్రి బాటలోనే ఉ ద్యోగం సంపాదించాడు. అతడి కేసు కూడా కోర్టుకు వెళ్ళింది. ఇప్పుడు మూడో తరం వచ్చింది. మూడు తరాలుగా మమ్మల్ని హింస పెడుతున్నారు ప్రభుత్వాధికారులు అంటున్నాడు ఆ పిల్లాడు. ఇదొక ఎదురు దాడి.

ఆదిలాబాదు జిల్లాలో 'తోటి' అనే గిరిజన తెగ ఉంది. చాలా వెనుకబడినవారు. హైదరాబాదులో 'తోటి' అనే పారిశుద్ధ్య కార్మికుల కులం ఉంది. అడవుల్లో నివసించే తోటీలు ఇంకా పై చదువులకు నోచుకోకపోతే, హైదరాబాదులోని కొంతమంది 'తోటీ'లు మాత్రం నకిలీ గిరిజన సర్టిఫికెట్లతో గిరిజనులుగా చలామణి అవుతున్నారు. అదే ఆదిలాబాదు జిల్లాలో 'ప్రధానులు' అనే మరొక గిరిజన తెగ ఉంది. వారిలో చదువుకున్న

# నైవాసిక పాఠశాలలు చాలా మెరుగు



**బా**లబాలికలకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 1970 దశకంలో గురుకుల పాఠశాలను స్థాపించింది. వీటి ఆదర్శంతోటే దేశవ్యాప్తంగా నవోదయ స్థాపించింది కేంద్ర ప్రభుత్వం. 1975లో కిన్నెరసాని (ఖమ్మం జిల్లా)లోను, 1979లో ఎగువసీలేరులోను గిరిజనులకు ప్రత్యేకంగా ఈ పాఠశాలలు స్థాపించారు.

గిరిజన విద్యపై 1968 నుండి వివిధ సందర్భాల్లో పనిచేసేందుకు అవకాశాలు వచ్చాయి నాకు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పరిశోధనా విద్యార్థిగా ఉన్నప్పుడు (1968–70) మొదటిసారిగా పశ్చిమగోదావరి జిల్లాలోని కోయ, కొండరెడ్డి ప్రాంతాల్లో తిరిగాను. అప్పటి ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న కోయలపై నేను రాసిన పరిశోధనా వ్యాసం 'ఎడ్యుకేషన్ క్వార్టర్లీ' లో ప్రచురితమయింది. అప్పటి నుంచి గిరిజన విద్యాంశాల్లో అభిరుచి పెరిగింది. కొంతకాలం తరువాత అదే ప్రాంతంలోని గెద్దపల్లి ఆశ్రమ పాఠశాలలో వారం రోజులు ఉండి కొండరెడ్ల జీవన శైలిపై పరిశోధన చేశాను. దాంట్లో భాగంగా ఆశ్రమ పాఠశాలకు పగటిపూట పాఠశాలలకు మధ్యఉన్న తేడాపై కొంత అధ్యయనం చేశాను. ఇలా మొదలైన అభిరుచి ఇప్పటికీ కొనసాగుతోంది.

గిరిజన ప్రాంతాల్లోని నైవాసిక పాఠశాలలు ప్రధానంగా మూడురకాలు. ఆశ్రమ పాఠశాలు, గురుకుల పాఠశాలలు, కస్తూరిబా గాంధి బాలికా విద్యాలయాలు. వీటిల్లో

ఆశ్రమ పాఠశాలలు 1970వ దశకం నుండి వస్తే గురుకుల పాఠశాలలు 1980 దశకంలో ప్రారంభమయ్యాయి. కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలు ఈ మధ్యనే వచ్చాయి. అన్నీ నైవాసిక పాఠశాలలే అయినా వాటి నిర్మాణంలో విధుల్లో, ఉపాధ్యాయుల అర్హతల్లో తేడాలున్నాయి.

## ఆశ్రమ పాఠశాలలు

ఆశ్రమ పాఠశాల అనేది చాలా పురాతనమైన వ్యవస్థ. ప్రఖ్యాత గురువులందరూ వనవాసం చేసినవారే అంటారు. ఆయా ప్రాంత రాజులు వారి కుమారులను గురువు దగ్గరకు పంపిస్తే అడవుల్లోనే ఉంటూ చదువుకునేవారు. దాన్ని ఆదర్శంగా తీసుకొని గుజరాత్, మహారాష్ట్ర, మద్రాసు రాష్ట్రాల్లో ఆశ్రమ పాఠశాలలు స్థాపించారు. చాలామంది స్వచ్ఛంద సేవకులు ఇందులో ముఖ్యపాత్ర వహించారు. భారతీయ ఆదిమ జాతి సేవక్ సంఘ్, భిల్‌సేవాసమితి, శ్రామిక ధర్మరాజ్యసభ లాంటి స్వచ్ఛంద సంస్థలు ఈ పాఠశాలలు నడిపాయి. 1968-70 ప్రాంతంలో మన రాష్ట్రంలో కూడా ఈ సంస్థలు నడుపుతున్న ఆశ్రమ పాఠశాలలను పెట్టారు. పశ్చిమ గోదావరి జిల్లా రామన్న గూడెం, శ్రీకాకుళం జిల్లా మందసలో ఈ పాఠశాలలను 1969-70లో నేను చూశాను. 1974లో మాత్రం రాష్ట్రప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలను స్థాపించింది. మొదట్లో చిన్న చిన్న ప్రాథమిక పాఠశాలలను కలిపి ఆశ్రమ పాఠశాలలుగా చేసినా, శ్రీశంకరన్‌గారి ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాలలకు పెద్దపీట వేసింది అప్పటి ప్రభుత్వం. 1974లో తెలంగాణలో 164 ప్రాథమిక పాఠశాలలను మూసివేసి 54 ఆశ్రమ పాఠశాలలు స్థాపిస్తే, ఆంధ్రప్రాంతంలో 30 ఆశ్రమ పాఠశాలలు ఇలాగే స్థాపించారు. దీనివల్ల ఒక ప్రయోజనంతో పాటు మరో నష్టం కూడా జరిగింది.

ఆశ్రమ పాఠశాలల్లో స్కూల్‌తో పాటు వసతి సౌకర్యం కూడా ఉంటుంది. భోజనం, పుస్తకాలు, బట్టలు లాంటివి కూడా ప్రభుత్వం ఇస్తుంది. రేయింబగళ్ళు పాఠశాల ప్రాంగణంలోనే పిల్లలు ఉంటారు కాబట్టి వారికి ఒక కాల పట్టిక ప్రకారం చదువుతోపాటు ఆడుకునే అవకాశం కూడా కల్పించేందుకు అవకాశం ఉంది. ముందర ఆశ్రమ పాఠశాలలు మారుమూల ప్రాంతాల్లో ఆరంభించడం వల్ల స్థలాభావం ఉండేది కాదు. హాస్టల్ నిర్వహణ లోపాలు, సమయానికి అందని పుస్తకాలు, ఉపాధ్యాయుల గైర్హాజరు లాంటి లోపాలు చాలా ఉండేవి మొదట్లో. రాను రాను ఐటిడిఎ అధికారుల పర్యవేక్షణలో ఈ లోపాలు తగ్గాయి.

# గోండులు కాదు, కోయతూర్లు



గిరిజన సాంస్కృతిక వైభవం గురించి ఎంత మంది ఎన్నిసార్లు రాసినా ఇంకా రాయవలసింది చాలా ఉందనిపిస్తూ ఉంటుంది. అట్లాగే ఎంతోమంది ఎన్ని పరిశోధనలు చేసినా ప్రతిసారి కొత్త కోణం కనిపిస్తుంది. గిరిజన సంస్కృతి ఎంతో పురాతనమయినది, విస్తృతమైనది కూడా. చాలా మార్పులు వస్తున్నా ఇంకా మూల సంస్కృతి చాలా ప్రాంతాల్లో పటిష్టంగా ఉంది. కొన్ని చోట్ల సాంస్కృతిక వైభవాన్ని కాపాడుకోవాలనే తపన, ఉద్యమాలు చూస్తున్నాం. బయటి ప్రపంచంలోని అవకాశాలను అందిపుచ్చుకుంటూనే వారి సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగించడాన్ని ఇప్పుడు చూస్తున్నాం. ఈ సందర్భంగా 'కోయతూర్' సంస్కృతిని అవలోకించడం ఈ వ్యాస ఉద్దేశం.

గోండులు తెలంగాణలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలలో ఎక్కువగా నివసిస్తున్నారు. వీరిని రాజగోండ్లు (కోయ రాజాల్) అని కూడా వ్యవహరిస్తున్నారు. రాజ గోండ్లు నిజానికి గోండ్లు అనే అతి పెద్ద తెగలో ఒక విభాగం మాత్రమే. భారత దేశంలో అతి పెద్ద గిరిజన తెగల్లో ఇది ఒకటి. వీరి నివాస ప్రాంతాన్ని 'గోండ్వానా'గా వ్యవహరిస్తారు. ఇది తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ వంటి చోట్ల ఎక్కువగా వ్యాపించి ఉన్నా మొత్తం ఏడు రాష్ట్రాల్లో వీరి జనాభా 2011 జనాభాలెక్కల సందర్భంలో నమోదయింది.

యాభయ్‌కి పైగా ఉపతెగలు  కేంద్ర ప్రభుత్వం, వివిధ రాష్ట్రాల జాబితా ప్రకటనల్లో ఉన్నాయి.

గోండు సంస్కృతి  గురించి విస్తృతంగా రాసినవారు  హేమండార్ఫ్. 'ఆదిలాబాదులో గోండ్లు (1948) అనే పుస్తకంలో  గోండుల చరిత్ర, నాగరికత, పండుగలు పబ్బాలు, పెండ్లిండ్లు, పురాణాలు లాంటి వాటిని వివరించారు. గోండుల సమాజంలో వస్తున్న మార్పుల గురించి కూడా మరో పుస్తకం రాశారు. అదే  ప్రాంతంలో సుమారు నలభయి సంవత్సరాల నుంచి  పరిశోధన సాగిస్తున్న నేనూ 2005లో "ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన సంస్కృతి, పరివర్తన" పేరుతో ఒక పుస్తకాన్ని తీసుకువచ్చాను. ఇవి కాక చాలా మెటీరియల్‌ని ఈ వ్యాసం రాయడానికి వాడుకున్నాను.

## గోండులా, కోయతూర్లా?

గోండు అనే  పదం బయటివారు వారికి పెట్టిన పేరుగా చెబుతారు. అయితే కొండ అనే పదం నుంచి గోండు అనే పదం వచ్చిందని కొందరి వాదన. ఇది కూడా బయటివారి పనే. అయితే గోండులు మాత్రం తమని తాము కోయితూర్ అని పిలుచుకుంటారు. ఈ మధ్య (2002)వరకు కోయ్‌తూర్ అనే పదం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో లేదు. 1950లో ప్రకటించిన మొదటి జాబితా నుండి గోండు అనే పదమే కొనసాగుతూ వస్తున్నది. తమ తెగ పేరు అది కాకపోయినా గోండు అని చెప్పుకుంటేనే కుల ధృవీకరణ సర్టిఫికేట్లు ఇస్తున్నందున అలాగే చెప్పుకుంటూ వచ్చారు. నేను మాత్రం వారి గురించి రాసేటప్పుడు కోయతూర్ అనే రాస్తాను.

కోయతూరులు  'కోయ'భాష మాట్లాడతారు. ఈ భాష ద్రావిడ భాషా కుటుంబానికి చెందింది. లిపి లేదు. ఈ మధ్య లిపిని కనుగొన్నారని, దాన్ని  అభివృద్ధి చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. కానీ ఆ లిపి దేవ నాగరిలో ఉందని, ద్రావిడ భాషకు దేవనాగరి లిపి ఎట్లా నప్పుతుందని  కొందరు వాదిస్తున్నారు. ప్రాంతాన్ని బట్టి  మరాఠా, తెలుగు, ఉర్దూ, హిందీ, చత్తీస్‌ఘడీ, ఒడియా భాషల ప్రభావం కోయభాషపై కనిపిస్తుంది.

కోయరాజాల్ అనే పేరు రావడానికి ప్రత్యేక కారణం ఉంది. ఒకప్పుడు  గోండులకు ప్రత్యేక రాజ్యం  ఉండేది. ఇప్పటి మహారాష్ట్రలో ఉన్న చంద్రపూర్ రాజధానిగా ఈ ప్రాంత పాలన సాగుతుండేది. చిన్న చిన్న ప్రాంతాలకు సామంతరాజులు ఉండేవారు. అందుకే వీరిలో వీరు ఇప్పటికీ కోయరాజాల్ అని పిలుచుకుంటారు.

# గిరిజన సంప్రదాయాల్ని గుర్తించిన పీసా చట్టం

గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాల్లో ముఖ్యమైనది స్వయం పరిపాలన. ఎప్పుడో హిందు రాజులు, మొగల్ సామ్రాజ్యం, దాని తరువాత బ్రిటిష్ నైజాం నవాబుల పాలనలో స్వయం పరిపాలన అధికారాలు కోల్పోయిన గిరిజనులు నిర్విరామంగా పోరాటాలు చేస్తూనే ఉన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం అయితే గిరిజన ప్రాంతాలను షెడ్యూలు ప్రాంతాలుగా 1874లోనే గుర్తించి సామాన్య పరిపాలన నుండి తప్పించారు. గిరిజనుల సార్వభౌమాధికారాన్ని కాలరాసే యడం వల్ల అలజడులు వస్తున్నాయని గుర్తించకపోగా హిందు రాజుల ప్రోద్భలంతో వీరు తిరుగుబాట్లు చేస్తున్నారని బ్రిటిష్ వారు



అభిప్రాయపడ్డారు. సుమారు 150 సంవత్సరాలుగా అదే అభిప్రాయం కొనసాగుతోంది. అయితే అప్పుడప్పుడు అలజడులకు కారణాలు తెలుసుకునేందుకు కమీటీలను వేసి వాటి ద్వారా విషయాలు సేకరించేవారు. అయినా గిరిజన ప్రాంతాలను చీకటి ప్రాంతాలుగా చిత్రీకరించడం మానలేదు. అందువల్ల శాంతిని నెలకొల్పేందుకు పోలీసు బలగాల ఉపయోగం పెరిగింది. కాని ఐదవ షెడ్యూలు ప్రకారం శాంతి, సుపరిపాలన జరిగేందుకు ప్రయత్నాల చేయడం యాదృచ్ఛికమే! ఒకానొక సమయంలో ఐదవ షెడ్యూలు ప్రాంతంలో చాలా భాగం కల్లోలిత ప్రాంతంగా కేంద్రహోంశాఖ గుర్తించింది. మరోపక్క రాజ్యాంగం 46వ ఆర్టికల్ ప్రకారం గిరిజనులకు రక్షణ కల్పిస్తూ విద్య, అర్థికాభివృద్ధిని చేపట్టాలని ఉన్నా ఆచరణ మాత్రం అంతంతే. రాజ్యాంగం ఐదవ షెడ్యూలులో ప్రభుత్వ అధికారుల (గవర్నరు) ద్వారా శాంతి, సుపరిపాలన సాధించాలని నిర్దేశించినా అది సాధ్యం కాలేదు. ఎందుకంటే అధికార యంత్రాంగం తమ స్వార్థం కోసమే పనిచేసింది. అక్కడకు బదిలీ అయినవాళ్ళు చాలామంది వెళ్ళకుండా ప్రయత్నం చేసుకుంటే, తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్ళిన వాళ్ళు అక్కడ ఉన్న సంసారాన్ని చెడగొట్టేరు. ఫలితంగా గిరిజనులకే శిక్షపడింది. ఇదంతా వివరంగా చర్చించిన తరువాత పంచాయితీ రాజ్ వ్యవస్థలో గిరిజన ప్రాంతాలలోని పంచాయితీలకు ప్రత్యేక అధికారాలు ఇవ్వాలని 1992 లో నిర్ణయం జరిగింది.

## వారి పరిపాలనే వేరు

73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయితీ రాజ్ చట్టం, 1992 తీసుకు వచ్చేటప్పుడు ఈ చట్టం షెడ్యూలు ప్రాంతాలకు యథాతథంగా అమలు చేయరాదని నిర్ణయించారు. గిరిజన ప్రాంతాలలో స్వయం పాలనా వ్యవస్థ, ముఖ్యంగా సామాజిక వ్యవహారాల్లో ఇంకా పటిష్టంగానే ఉందనే విషయాన్ని గుర్తించారు. అయితే బయటి ప్రపంచంతో సంబంధాలు ఎక్కువ అవుతున్న సందర్భంలో ఉత్పన్నమౌతున్న సవాళ్ళను మాత్రం సాంప్రదాయక వ్యవస్థ ఎదుర్కోలేక పోతోంది. అందువల్ల షెడ్యూల్ ప్రాంతాలలో ఎన్నుకోబడిన పంచాయితీలకు అధికార వికేంద్రీకరణతో పాటు కొన్ని ప్రత్యేక అధికారాలు ఇవ్వాలని కూడా ఆలోచించారు. షెడ్యూలు ప్రాంతంలోని పంచాయితీలకు ఏ ఏ ప్రత్యేక అధికారాలు ఇవ్వాలో నిర్ణయించేందుకు దిలీప్ సింగ్ భూరియా నాయకత్వంలో ఒక కమీటీని నియమించారు. ఈ కమీటీలో గిరిజన ప్రాంతాలలో చాలా కాలం పనిచేసిన నిష్ణాతులు ఉన్నారు. షెడ్యూలు ప్రాంతాలలో పంచాయితీలకు ప్రత్యేక అధికారాలపై ఎన్నో సూచనలు ఇచ్చేరు. అయితే ఆదిలోనే హంసపాదు అన్నట్లు వీటిలో కొన్నింటినే

# ఉపాధి ఎవరికి?



**ఉ**పాధి హామీ పథకం మీద యీ మధ్యన చర్చ బాగా జరుగుతోంది. ఈ పథకం అమలు వల్ల వ్యవసాయ కూలీలు దొరకటం లేదు అని రైతులు వాపోతూంటే, అసలు పథకమే సరిగా అమలు కావడం లేదన్నది మరికొందరి బాధ. అటువంటప్పుడు కూలీలు దొరకడంలేదని వాపోవడం హాస్యాస్పద మైన వాదన అవుతుంది. ఈ పథకానికి నిధులు తగ్గిస్తున్నారని మరోవైపు ఆందోళనలు జరుగుతున్నాయి. అసలు ఏం జరుగుతుందో చూద్దామని కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖవారి వెబ్‌సైటు దగ్గరనుండి విశాఖజిల్లా ఏజెన్సీలో కాఫీతోటల పథకం అమలు వరకూ నేను పరిశోధించవలసి వచ్చింది. కొన్ని ఆశ్చర్యకరమైన విషయాలు బయటకు వచ్చాయి. పథకం గురించి మొదట క్లుప్తంగా తెలుసుకుందాం.

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం, 2005 దేశం మొత్తానికి వర్తిస్తుంది. గిరిజన ప్రాంతాలలో దీని అమలు చాలా ముఖ్యం. ఎందుకంటే ఇక్కడ గిరిజనులు ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. వారి భూమి ఏభైశాతానికి పైగా గిరిజనేతరుల చేతుల్లోకి పోయింది. మిగిలిన భూముల్లో ఉత్పత్తి అంతంత మాత్రం. గత కొన్ని సంవత్సరాలుగా వర్షాలు సరిగ్గా లేకపోవడంతో పంటల నష్టం బాగా జరిగింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Adivasi+Atmaganam**

* * *